


> అద్దె ఇంటికోసం అబద్ధాలు చెప్పవలసిరావడం విచారకరం. అందులోనూ ఒక ఇంటి అబద్ధాలు ఇంకో ఇంటికి చెల్లకపోవడం విషాదకరం! ఈ రెండూ కలసిన విషాదహాస్యం ''గృహ రాజకీయం''

# గృహరాజకీయం

వాడ్రేవు వీరలక్ష్మీదేవి

"మీరు వెజిటేరియనా? నాన్-వెజిటేరియనా?"

తెల్లబోయాను ప్రశ్నకి. ఇలాంటివి కూడా అడుగుతారా? ఇప్పటికి ఎన్ని రకాల ప్రశ్నలకీ సంతృప్తి కలిగించేలా సమాధానం చెప్పిన నాకు, ఈ ప్రశ్నకి ఎలా సమాధానం చెప్తే ఆవిడ తృప్తిపడుతుందో తెలియలేదు.

ఒక్క క్షణం అలా నిలబడ్డాను.

"అబ్బే! ఏం లేదు లెండి. మేం నాన్-వెజిటేరియన్స్‌కి అద్దెకివ్వం. ఊరికే అడిగేను. మీ మొహం చూస్తేనే తెలుస్తోంది...." అంది.

నాకు నోటమాట వస్తే ఒట్టు- స్వంత ఇంట్లో హాయిగా, స్వేచ్ఛగా ఉండే నేను మా వారికి భార్య నయిన పాపానికి, ఈ అద్దె కొంపల వేటలో పడాల్సొచ్చిందని తిట్టుకోడానికి కూడా నోట మాట రాలేదు.

కాలేజీ అడ్మిషన్ ఫారం మీద 'కేస్ట్' అని ఉన్న మొత్తం 'కాలమ్' నిండా పెన్‌తో 'బ్రరు' మని గీత పెట్టి ప్రిన్సిపాల్ కిచ్చిన నేను నోటితో కూడా శబ్దం చెయ్యలేకుండా అయిపోయాను.

ఇంక అక్కడె ఉంటె నేను చెప్పే సమాధానానికి ఆవిడ మాట కూడా పడిపోతుందనిపించి వెనక్కి తిరిగి గేటు తీసుకుని బయట పడ్డాను.

ఇల్లు ముచ్చటగా ఉందని ఎంత ముచ్చట పడ్డాను—? మూడు నిమిషాల ముచ్చట.

ఆ వెనకవైపు ఒత్తుగా పెరిగిన సన్నజాజి పందిరి. దానికింద మడత మంచం వేసుకుని వెన్నెల రాత్రి వెన్నెల ముగ్గులు పెడుతున్నట్టు నా ఊహ ఆవిడ వేసిన ప్రశ్నకి హడలిపోయి ఆ జాజి పందిరికి అంటుకు పోయింది.

వీధిలో కిటికీ పక్కగా ఉన్న అందమైన క్రోటన్ ఎంత మోహ పెట్టింది!! చిగురాకులు ఎరుపు రంగులోకి మారి ఆకుపచ్చని చెట్ల చివర్ల ఎర్రటి పూలు పూసినట్టు భ్రమ కలిగించే ఆ క్రోటన్ మొక్కలు.!!

పొడుగాటి కొమ్మలు రెండేసి కట్ చేసి రోజూ ఫ్లవర్ వాజ్‌లో పెట్టుకుని కళ్ళనిండా ఆ అందం నింపుకున్నట్టు వెళ్ళిన మొదటి నిమిషమే కలగన్నాను. ప్చ! నా ఫ్లవర్ వాజ్ మోహం ఏమయింది? ఎగిరి వెళ్ళి సిటీ బస్ మీద వాలింది.

పరుగులాంటి నడకతో వెళ్ళి ఎక్కేశాను.

* * *

"ఇంక నా వల్ల కాదు బాబూ ఈ ఇళ్ళ వేట"- తిరిగిన దాని కంటె ఇల్లు దొరకలేదన్న నీరసమే ఎక్కువె పోయింది. చెప్పులేనా విడవలేక పడక్కుర్చీలో వాలిపోయాను.

"విన్నెవరు తిరగమన్నారోయ్—? అసలు మనకి ఇల్లెందుకు—? ఈ రూంలో ఎంత జాలీగా, హాయిగ ఉంటున్నాం-!" ఆయనకేం! బాగానే ఉంటుంది—వంటా వార్పూ లేకుండా తీరిగ్గా కూచున్న పెళ్ళాంతో రూమ్ కాలక్షేపం.

"నే నింక ఒక్క క్షణం కూడా ఉండలేను ఈ రూంలో—" నా అసహనం ఏ లెవిల్ కెళ్ళిందో తెలియడం లేదాయనకి.

"ఓ. కె. మ్యాట్నీ కెళ్ళిపోదాం"—ఆయనకి మహా వేళాకోళంగా ఉంది. ఛీ! ఈ రూంలో రోజూ హోటల్ నించి భోజనమూ, పక్కిళ్ళల్లోంచి వంటకాల ఘుమ ఘుమలూ కలుపుకుని తినాల్సొస్తోంది. జిహ్వ-మనసూ కలిసి చచ్చిపోయినటనిపిస్తోంది.

"నే చెప్తే విన్నావు కాదు. ఈ ఊళ్ళో ఎంతో ఓర్పు గల వాళ్ళకే ఇళ్ళు దొరుకుతాయి. మనకి లాభం లేదు."

మాటలతో రెచ్చగొట్టడం ఒకటి. ఒళ్ళు మండుతోంది ఈయన ధోరణికి.


"అయితే మిగతా వాళ్ళకి చెట్టుకింద కాపరాలేనా—?" చిరాగ్గా అన్నాను.

ఆయనన్న మాటల్లో నిజం లేక పోలేదు—కానీ, ఇళ్ళూ దొరక్క పోలేదు.

మొదట్లో నచ్చక కొన్ని-సరిపెట్టుకోలేక కొన్ని. వదిలేసుకున్నాను గానీ—రాను రాను చూస్తుంటే పొరపాటు చేశానేమో అనిపిస్తోంది.

ఎంతెంత అందమైన పోర్షన్లు! అందుబాటులో ఉన్న అద్దెతో నా ఊహకి అందుబాటులో ఉన్నవి!!!

చుట్టూ సర్వి చెట్లతో ఆ చిన్ని పెంకుటిల్లు- పెంకుటిల్లు అయితేనేం? ఆ సర్వి చెట్ల చిక్కటి నల్లదనంతో నా భావుకత చిక్కు పడిపోయింది. సరోజినీ నాయుడులా ఎంతెంత కవిత్వం వ్రాసి ఉందును ఆ సర్వి తోటలో ఇంట్లో ఉండి ఉంటే.



సినిమాతారలు

శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రద ల ఫొటోల సెట్టు 5 రూ. ఏ యన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు ల ఫొటోల సెట్టు 6 రూ. నాటిగాయకుడు ఘంటసాల, నేటిగాయకుడు S.P. బాల సుబ్రహ్మణ్యం ఫొటోల సెట్టు 4 రూ. సినీతారల అడ్రసుల పుస్తకం 2 రూ. ఈ క్రింది అడ్రసుకు ఎం.ఓ. చేసిన వారికి పంపబడును.

వై. కె. మూర్తి
దాసరివారివీధి - విజయవాడ.2.

SUVARNA

తెల్లని వెంట్రుకలు
నల్లబడుట

మా ఆయుర్వేదిక్ నూనె వాడినందు వల్ల తెల్లని జుట్టు నల్లగా మారును. మెదడు, కళ్ళ శక్తిని అది పెంపొందించును దాని ప్రయోజనాలనుబట్టి చూస్తే ధర అతి తక్కువ. పూర్తి కోర్సు ధర రు. 32/– పోస్టేజి మరియు ప్యాకింగ్ చార్జీలు మినహాయించి.

చిరునామా :

Sushila Ayurved Bhavan (A)
P. O. LALBIGHA (GAYA)

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!

దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు, హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1, బ్రాడిపేట, గుంటూరు-2


బ్రాంచీలు: 26, నార్త్‌బోగ్‌రోడ్, మద్రాసు-17.
మార్వాడిగుడివద్ద, తెనాలి. ఫోన్: 551.

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)




అసలు ఈ వెధవ భావుకత లేని మామూలు పిల్లనయితే ఈ రూంలోనే బ్రహ్మాండంగా రుబ్బురోలు కూడా ఏర్పాటు చేసేసుకుందును కదా!

ఎన్ని సౌకర్యాలున్నా హోటల్ రూం లాంటి దీంట్లో రెండు రోజులుంటే 'లైఫ్' జారిపోయినట్లనిపిస్తోంది. ఈ మనసు- దాని స్పందన- ఇలా నన్ను ఎన్నాళ్ళు రోడ్లవెంట తిప్పుతాయో కదా!

'రూం కంటె సినిమా హాలు పదిలం-' అనుకుంటూ రిక్షా ఎక్కాను.

* * *

నేను నాన్ వెజిటేరియన్నయిన పాపానికి నాకు ఇక మంచి ఇల్లు దొరకదు. కానీ వెదకడం మాత్రం మానలేదు.

ఆయనకి ఆఫీస్ కెళ్ళే డ్యూటీ కంటే నా డ్యూటీ ముఖ్యమయిపోయింది.

ఇంక ఈ రోజుతో ఈ డ్యూటీకి స్వస్తి చెప్పెయ్యాలి.

ఎలాంటి ఇల్లు దొరికినా సరే, ఇంకొక ఆలోచన లేకుండా అడ్వాన్సు ఇచ్చి రావాలని బయల్దేరాను.

తిరిగి తిరిగి సాయంత్రానికి కాళ్ళు వడిపోతుంటే హఠాత్తుగా ఒక అందమైన డాబా యింటి కిటికీమీద రామచిలుక వాలిన భ్రాంతి.

ఆకు పచ్చని బోర్డు మీద 'టు లెట్' అక్షరాలు.

గబగబా వెళ్ళి తలుపు తట్టాను. ఒక మధ్య వయసులో ఉన్నావిడ తలుపు తీసింది.

"పోర్షన్ ఉన్నట్టుంది. చూపిస్తారా."

"వెజిటేరియన్సుకే ఇస్తామండి."

ఈ పాట నాకు పాతదే. నా కింకో ఆలోచన లేదు. ఏమైతే అయింది అన్న నిశ్చయాని కొచ్చేశాను.

"ముందు ఇల్లు చూపించండి." అంటూ ఆవిడని తోసుకుంటూ లోపలికెళ్ళిపోయాను చొరవగా.

ఇల్లు నిజంగా చాలా బాగుంది. పెద్ద పెద్ద కిటికీలు. ఆ కిటికీల పక్కగా పెంచిన అందమైన లతలు సున్నటి గచ్చు.

"మొజాయిక్" నాకు ఇష్టముండదు. ముచ్చటగా ముగ్గు పెట్టుకోడానికి కుదరదని.

పెరటి వేపు ముద్ద మందార మొక్కలు రెండు విరగ బూసి ఉన్నాయి ఒక వైపు పెద్ద రేక నందివర్ధనం మంచు కురిసిన చెట్టులా ఉంది పూలతో.

ఏమైతే అయింది. చూద్దాం. ఇదొక అడ్వెంచర్ అనుకుని ఆవిడకి అడ్వాన్సు ఇచ్చి-రేపే వచ్చేస్తానని చెప్పి- ఇలు మరోసారి చూసుకుని. ఆ రోజు నించే ఊహల్లో ఆ ఇంట్లో కాపురం చేస్తూ బయట పడ్డాను.

* * *

పదిహేను రోజులు గడిచాయి. నా సాహసం ఫలించి. పాపం ఆయన మాత్రం ఇంట్లో ఉన్నంత సేపూ నోరు కట్టేసుకోవలసి రావడం నాకూ కష్టంగానే ఉంది.

ఈ ఇంగువ పోపులూ అవీ భరించలేక పోయినా, నా తడి బట్టల మడుల కోసం మాత్రం సరిపెట్టేసుకుంటున్నారు. చిన్నప్పటి నుంచీ నా అలవాట్లు- ఇప్పుడెంత హాయిగా ఉన్నాయి? నేను ఏ వాతావర

# వెయ్యేళ్ల తెలుగు పద్యం

అదను దలంచి కూర్చి ప్రజనాదరమొప్ప విభుండు కోరినన్
గదిసి పదార్థ మిత్తురటు కానక వేగమె కొట్టి తెండనన్
మొదటికి మోసమౌ పొదుగుమూలము కోసిన పాలుకల్గునే
పిదికిన గాక భూమి పశు బృందము యెవ్వరికైన భాస్కరా!

—మారవ వెంకయ్య

తెలుగు సాహిత్యంలో కావ్యాలకంటే శతకాలు ప్రజల జీవితానికి దగ్గరగావున్నట్లు (భక్తిని ప్రబోధించే శతకాలు సైతం!) అర్థమవుతుంది. బహుళ ప్రచారం పొందిన అనేక శతకాల్లో 'భాస్కరశతకం' వొకటి. అజ్ఞానాంధకారాన్ని ఛేదించుకుని 'భాస్కరుని'లా బయటికి రమ్మని ప్రబోధిస్తున్నాడో, లేక గురువునో, అభిమానినో ఉద్దేశించి ఆ సంబోధన చేశాడో తెలీదు. 'సుమతీ' శతకాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే.... మొదటి ఊహే సహేతుకం అనిపిస్తుంది. భాస్కరశతక కర్తలు మారన, వెంకయ్యలనే యిద్దరు వ్యక్తులన్న వాదముంది. కానీ, ఒక్కరే వనడానికే యెక్కువ ఆధారాలున్నాయి.

సమయం, సందర్భం తెలుసుకుని అభిమానంతో ప్రజలను ఆదుకుంటే, ఆ రాజు కోరితే ప్రజలుకూడా 'పదార్థం' (ధన, ధాన్య రూపంగా) యివ్వడానికి ముందుకొస్తారు. అలాగాక అప్పటికప్పుడు బలవంతంగా లాక్కురమ్మంటే మొదటికే మోసమవుతుంది. పశువులనుంచీ పాలు తీసుకోవడానికి, ముందు పిదికి చేపిన తర్వాత పిండుకోవాలిగానీ పొదుగు కోసి పాలు తీసుకోవడం సాధ్యమా?

ప్రజల సమస్యలను పరిష్కరించకుండా పన్నులు వసూలుచేసే ప్రభుత్వాలకు కూడా యిది వర్తిస్తుందికనుక, కాలదోషం పట్టని నిత్యసత్యం.

—శ్రుతి

ఖాని కయినా అతికినట్టు సరిపోగలగడం నాకు ఏ కష్టాన్నీ కలిగించడం లేదు.

పువ్వులు లేకపోతే దేవుడికి పూజ చెయ్యాలని ఉండేదికాదు నాకు. అలాంటిది- రోజూ అదో పెద్ద కార్యక్రమమైపోయింది.

తెల్లటి నందివర్ధనాలతో దేవుణ్ణి నింపేసి మధ్య మధ్య మందారాలు గుచ్చి, దీపాలు వెలిగించి అలా నిర్మలంగా కూచుంటే గొప్ప నిశ్చలత వచ్చేసేది నాలోకి. గొప్ప పవిత్రత కలిగినట్టు ఉండేది మనసుకి. చేస్తున్న మోసం గుర్తుండేది కాదు.

నా భావుకత ఉజ్వలంగా ఆ దీపాలతో పోటీ పడేది.

"కప్పురములు కుప్పలుగా పోసినట్లు
కుంకుమ పై పై గుప్పిన క్రియ"—
అని ఎవరో ప్రాచీన కవి చెప్పిన పద్యం గుర్తొచ్చేది ఆ పూల అలంకరణ చూస్తుంటే.

సాయంత్రాలు డాబా ఎక్కితే ఓ వైపు పెద్ద పెద్ద ఆకులతో ఆచ్ఛాదిస్తున్నట్టుండే కొబ్బరి చెట్టు. ఆ కొబ్బరాకుల మధ్య నించి చందమామని చూస్తున్న మా వారిని చూడడం ఓ గొప్ప అనుభవం.

చుట్టూ ఎత్తుగా పెరిగిన బూరుగు చెట్లు. లాభం లేదు. నేను ఈ ఇలు వదల్లేను. ఆ బూరుగు చెట్లలోంచి అస్తమయ సంధ్యని చూడ్డంలో నా అనుభూతి రససిద్ధిని పొందుతోందనిపించే ఈ అనుభవం మాటున నేనాడిన అబద్ధం అణువుగా కనిపిస్తోంది నాకు.

రోజులు తాదాత్మ్యతతో గడుస్తున్నాయి.

ఇంత అందమూ కాలం గడుస్తుంటే అలవాటయిపోయి నాలో భయం మెల్లిగా తలెత్తడం మొదలుపెట్టింది.

ఓ రోజు రాత్రి టౌన్‌లో ఏదో ఫంక్షన్‌కి వెళ్ళి అక్కడ జరిగిన డిన్నర్ నించి వచ్చి ఆయన ఓ గమ్మత్ చెప్పారు.

'బఫే'లో ఇంటాయన ఆబగా 'నాన్ వెజిటేరియన్ డిషెస్' వడ్డించేసుకుని తినేస్తూ ఈయన్ని చూశాడట.

గబగబా దగ్గిరికొచ్చి "సార్, ఇంటి దగ్గిర ఈ సంగతి ఎత్తకండేం" అని బతిమాలుకున్నాడట.

ఈయన తేలు కుట్టిన దొంగ. అసలు సంగతి గుర్తొచ్చి నవ్వుకుని, ఆ సంగతి మాత్రం ఆయన చెప్పినట్టే 'ఎత్తకుండా' చెప్పేశారు నాకు.

లాభం లేదు. మరో ఇల్లు చూసుకుని జెండా ఎత్తేస్తే మంచిదని నాకు గట్టిగా తట్టడం మొదలెట్టింది.

ఆ తర్వాత ఓ రోజు సినిమా నించి వస్తో నాలుగు వీధుల అవతల "టు లెట్" బోర్డు చూశాను. దాని సంగతి చూసి వద్దామని బయలేరాను.

ఎంత మనని మభ్యపెట్టుకున్నా మోసం మోసమే. నిప్పుని మూటగటి ఆరిపోయిందనుకోవడం మూర్ఖం.

మెట్లెక్కి తలుపు తట్టేను.

తలుపు తీసి, నన్ను చూసి పరిచయంగా నవ్వింది ఆవిడ.

నా కర్థం కాలేదు.

"మీరు నాలుగో వీధిలో ఉంటున్నారు కదా! మా పనిమనిషి చెప్పింది"— అంది.

అయ్యబాబోయ్! ఈ ఆడవాళ్ళు ఎంతెంత ఎంక్వయిరీస్ కయినా సమర్థులు అనిపించి- పాపం అనుకున్నాను ఆవిడ మొగుణ్ణి తల్చుకుని.

"ఇల్లు ఉందంటేనూ—" అని నసిగాను.

"మేం బ్రాహ్మలకి ఇల్లు ఇవ్వమండీ. ఏమీ అనుకోకండి. అయినా మీరుంటున్న ఇల్లు—"

ఆవిడ ఏం చెపోందో నాకు వినిపించట్లేదు.

మనువు జ్ఞాపకం వచ్చాడు.

నాకు కళ్ళు తిరుగుతున్నట్టనిపించింది ఈ మనుచరిత్ర పరిణామానికి. ●

